www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

సోమవారం | 14-4-2025 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 | సంచిక (Issue) : 103

శ్రీ విశ్వావసునామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంతరుతువు, చైత్రమాసం, బహుళపక్షం; తిథి: పాడ్యమి ఉ.8.26 తదుపరి విదియ; నక్షత్రం: స్వాతి రా.12.13 తదుపరి విశాఖ; వర్జ్యం: లేదు; దుర్ముహూర్తం: మ.12.40-1.29, మ.3.09-3.58; అమృతఘడియలు: మ.2.18-4.06; రాహుకాలం: ఉ.7.30-9.00; సూర్యోదయం: 6.03; సూర్యాస్తమయం: 6.27

ఖమ్మం సిటీ

Khammam | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

నేటి మ్యాచ్ | వేదిక లఖ్‌నవూ
లఖ్‌నవూ x చెన్నై | రా.7.30 నుంచి

సిక్స్ కొడితే రూ.లక్ష

పీఎస్ఎల్ టీమ్ విరాళం

కరాచీ: పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)కు చెందిన ముల్తాన్ సుల్తాన్స్ జట్టు పాలస్తీనాకు సంఘీభావం ప్రకటించింది. ఇందులో భాగంగా తమ బ్యాటర్లు కొట్టే ప్రతీ సిక్సర్‌కు.. అలాగే తమ బౌలర్లు తీసే ప్రతీ వికెట్‌కు రూ.లక్ష (భారత కరెన్సీలో 30,683) చొప్పున పాలస్తీనా చారిటబుల్ సంస్థలకు విరాళంగా అందిస్తామని ముల్తాన్స్ యజమాని అలీ ఖాన్ తరాని ప్రకటించాడు. ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య నిరంతరం ఘర్షణలు జరుగుతున్న విషయం తెలిసిందే.

ఐపీఎల్‌లో రోబో డాగ్



న్యూఢిల్లీ: ఐపీఎల్ ప్రత్యక్ష ప్రసారంలో సరికొత్త అనుభూతిని అందించేందుకు బీసీసీఐ కృత్రిమ మేథను అందిపుచ్చుకొంది. ఈ మేరకు రోబో డాగ్‌ను ప్రవేశపెట్టింది. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. బ్రాడ్‌కాస్టింగ్ టీమ్‌లో చేరిన రోబో డాగ్‌ను ప్రముఖ కామెంటేటర్ డానీ మారిసన్ పరిచయం చేశాడు. ముంబై, ఢిల్లీ జట్లు సాధన చేస్తున్న సమయంలో ఆటగాళ్లను కొత్త అతిథి పలకరించింది. అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యాకు షేక్ హ్యాండ్ ఇచ్చింది. మారిసన్ వాయిస్ కమాండ్‌లకు తగ్గట్టుగా ఫీట్లు చేసి అలరించింది.

లూకాస్ మార్టెన్స్ ప్రపంచ రికార్డు



స్టాక్‌హోమ్: ఒలింపిక్ చాంపియన్ స్విమ్మర్ లూకాస్ మార్టెన్స్ (జర్మనీ) పురుషుల 400 మీ. ఫ్రీస్టయిల్‌లో వరల్డ్ రికార్డు నెలకొల్పాడు. స్విస్ ఓపెన్‌లో భాగంగా శనివారం జరిగిన ఈ విభాగంలో 3:39.96 సెకన్ల టైమింగ్‌తో ప్రథమ స్థానంలో నిలిచాడు. దీంతో 2009లో సహచర జర్మన్ స్విమ్మర్ పాల్ బీడర్‌మన్ నెలకొల్పిన రికార్డును 0.11 సెకన్ల తేడాతో అధిగమించాడు. 23 ఏళ్ల మార్టెన్స్ పారిస్ ఒలింపిక్స్‌లోనూ 400మీ. ఫ్రీస్టయిల్‌లో స్వర్ణం అందుకున్నాడు.



ధీరజ్ టీమ్‌కు రజతం

ఫైనల్లో చైనా చేతిలో ఓటమి

న్యూఢిల్లీ: ఆర్చరీ వరల్డ్‌కప్ స్టేజ్-1లో ధీరజ్ బొమ్మదేవర నేతృత్వంలోని భారత పురుషుల రికర్వ్ జట్టు రజతంతో సరిపెట్టుకొంది. అమెరికాలోని సెంట్రల్ ఫ్లోరిడాలో ఆదివారం జరిగిన ఫైనల్లో ధీరజ్, తరుణ్‌దీప్ రాయ్, అతాను దాస్‌లతో కూడిన భారత్ 1-5 పాయింట్ల తేడాతో చైనా టీమ్ చేతిలో పరాజయం పాలైంది. తొలి సెట్ 54-54 పాయింట్లతో సమమైంది. అయితే, రెండో సెట్‌ను 58-55తో చైనా నెగ్గడంతో.. మ్యాచ్‌లో నిలవాలంటే మూడో సెట్‌లో భారత్ తప్పనిసరిగా నెగ్గాల్సిన పరిస్థితి. కానీ, భారత్ 54-55తో ఓడడంతో చైనాకు స్వర్ణం ఖాయమైంది. కాంస్య పతకాన్ని కూడా చైనానే సొంతం చేసుకొంది.

ఢిల్లీ రనౌట్

- సీజన్‌లో తొలి ఓటమి
- 12 రన్స్ తేడాతో ముంబై విజయం
- కరుణ్ నాయర్ పోరాటం వృథా

పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ఫ.తే	పా	నె.రరే
గుజరాత్	6	4	2	0	8	1.081
ఢిల్లీ	5	4	1	0	8	1.006
బెంగళూరు	6	4	2	0	8	0.672
లఖ్‌నవూ	6	4	2	0	8	0.162
కోల్‌కతా	6	3	3	0	6	0.803
పంజాబ్	5	3	2	0	6	0.065
ముంబై	6	2	4	0	4	0.027
రాజస్థాన్	6	2	4	0	4	-0.838
హైదరాబాద్	6	2	4	0	4	-1.245
చెన్నై	6	1	5	0	2	-1.554

గమనిక: ఆ: ఆడినవి; గె: గెల్చినవి; ఓ: ఓడినవి; ఫ.తే: ఫలితం తేలనివి; పా: పాయింట్లు; నె.రరే: నెట్ రన్‌రేట్



కర్ణ్ శర్మ (3/36)

న్యూఢిల్లీ: ఢిల్లీ క్యాపిటల్స్ వరుస విజయాల జోరుకు బ్రేక్ పడింది. ఆఖర్లో అనూహ్య తడబాటుతో గెలుపు ముంగిట బోల్తా పడింది. మూడేళ్ల తర్వాత ఐపీఎల్ ఆడిన కరుణ్ నాయర్ (40 బంతుల్లో 12 ఫోర్లు, 5 సిక్సర్లతో 89) అద్భుత ఆటతీరుతో జట్టును విజయం ఖాయమనే స్థితికి చేర్చాడు. అయితే 19వ ఓవర్‌లో అశుతోష్ (17) సహా ముగ్గురు రనౌట్‌గా వెనుదిరగడంతో డీసీ మూల్యం చెల్లించుకుంది. దీంతో మరో ఓవర్ ఉండగానే ముంబై 12 పరుగుల తేడాతో రెండో విజయాన్నందుకుంది. అటు ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో ఢిల్లీకిదే తొలి ఓటమి. ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ముంబై 20 ఓవర్లలో 5 వికెట్లకు 205 పరుగులు చేసింది. తిలక్ (33 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 59), రికెల్టన్ (25 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 41), సూర్యకుమార్ (28 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 40), నమన్ (17 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 38 నాటౌట్) రాణించారు. కుల్దీప్, విప్రజ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో ఢిల్లీ 19 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌటైంది. పోరెల్ (33) ఫర్వాలేదనిపించాడు. స్పిన్నర్లు కర్ణ్‌కు మూడు, శాంట్నర్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా కర్ణ్ శర్మ నిలిచాడు.

కరుణ్ పోరాడినా..: భారీ ఛేదనలో ఢిల్లీ మొదటి బంతికే ఓపెనర్ మెక్‌గుర్క్ (0) వికెట్‌ను కోల్పోయింది. కానీ మరో వికెట్ కోసం పది ఓవర్ల వరకు వేచి చూడాల్సి వచ్చింది. ఇందుకు ఇంపాక్ట్ ప్లేయర్ కరుణ్ నాయర్ ఆటతీరే కారణం. నాయర్-పోరెల్ కలిసి రెండో వికెట్‌కు ఢిల్లీ 119 పరుగుల భారీ భాగస్వామ్యం లభించింది. దేశవాళీల్లో అదరగొట్టిన కరుణ్ ఇక్కడా అదే ఫామ్‌ను కనబర్చాడు. ఈ జోడీ ప్రమాదకరంగా మారిన వేళ 11వ ఓవర్‌లో పోరెల్‌ను స్పిన్నర్ కర్ణ్ శర్మ అవుట్ చేశాడు. ఇక్కడి నుంచి ఢిల్లీ ఒక్కసారిగా తడబడింది. తర్వాతి ఓవర్‌లోనే కరుణ్‌ను శాంట్నర్ బౌల్డ్ చేయగా.. కర్ణ్ వరుస ఓవర్లలో స్టబ్స్ (1), రాహుల్ (15)లను అవుట్ చేసి షాకిచ్చాడు. ఇక అక్షర్ (9), విప్రజ్ (14) వైఫల్యంతో చివర్లో అశుతోష్ జోరు పెంచాడు. 12 బంతుల్లో 23 రన్స్ కావాల్సిన వేళ 19వ ఓవర్‌లో అతడు రెండు ఫోర్లు బాది ఉత్కంఠ పెంచాడు. కానీ రెండో పరుగు కోసం వెళ్లిన అశుతోష్‌తో పాటు వరుస బంతుల్లో కుల్దీప్ (1), మోహిత్ (0) కూడా రనౌట్ కావడంతో ముంబై సంబరాలు చేసుకుంది.



తిలక్ (59)

కలిసికట్టుగా..: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇన్నింగ్స్‌లో ఓపెనర్ రికెల్టన్, సూర్యకుమార్‌తో పాటు మిడిలార్డర్‌లో తిలక్ వర్మ జట్టుకు అండగా నిలిచారు. అతడికి డెత్ ఓవర్లలో నమన్ ధిర్ అద్భుత సహకారం అందించాడు. ఐదో ఓవర్‌లో విప్రజ్ ఎల్బీతో వెనుదిరగ్గా తొలి వికెట్‌కు 47 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కాసేపటికే కుల్దీప్ గూగ్లీకి రికెల్టన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత సూర్య-తిలక్ జోడీ డీసీ బౌలర్లను ఆడేసుకుంది. 13వ ఓవర్‌లో సూర్య 6,4 తిలక్ 4తో 17 రన్స్ సమకూరాయి. ఇక ఆఖరి ఓవర్‌లో తిలక్ స్లాగ్ స్వీప్ షాట్‌ను ప్రయత్నించగా..బౌండరీ లైన్‌కు అత్యంత సమీపంలో పోరెల్ సూపర్ క్యాచ్ తీసుకోవడంతో ఐదో వికెట్‌కు 62 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అయితే ఈ ఓవర్‌లో నమన్ రెండు ఫోర్లతో 11 రన్స్ రాగా 200 దాటింది.

స్కోరుబోర్డు

ముంబై: రోహిత్ (ఎల్బీ) విప్రజ్ 18; రికెల్టన్ (బి) కుల్దీప్ 41; సూర్యకుమార్ (సి) స్టార్క్ (బి) కుల్దీప్ 40; తిలక్ (సి) పోరెల్ (బి) ముకేశ్ 59; హార్దిక్ (సి) స్టబ్స్ (బి) విప్రజ్ 2; నమన్ (నాటౌట్) 38; జాక్స్ (నాటౌట్) 1; **ఎక్స్‌ట్రాలు: 6; మొత్తం: 20 ఓవర్లలో 205/5. వికెట్ల పతనం:** 1-47, 2-75, 3-135, 4-138, 5-200; **బౌలింగ్:** స్టార్క్ 3-0-43-0; ముకేశ్ 4-0-38-1; విప్రజ్ 4-0-41-2; కుల్దీప్ 4-0-23-2; అక్షర్ 2-0-19-0; మోహిత్ 3-0-40-0.

ఢిల్లీ: మెక్‌గుర్క్ (సి) జాక్స్ (బి) చాహర్ 0; పోరెల్ (సి) నమన్ (బి) కర్ణ్ 33; కరుణ్ (బి) శాంట్నర్ 89; రాహుల్ (సి అండ్ బి) కర్ణ్ 15; అక్షర్ (సి) సూర్య (బి) బుమ్రా 9; స్టబ్స్ (సి) నమన్ (బి) కర్ణ్ 1; అశుతోష్ (రనౌట్) 17; విప్రజ్ (స్టంప్) రికెల్టన్ (బి) శాంట్నర్ 14; స్టార్క్ (నాటౌట్) 1; కుల్దీప్ (రనౌట్) 1; మోహిత్ (రనౌట్) 0; **ఎక్స్‌ట్రాలు: 13; మొత్తం: 19 ఓవర్లలో 193 ఆలౌట్. వికెట్ల పతనం:** 1-0, 2-119, 3-135, 4-144, 5-145, 6-160, 7-180, 8-192, 9-193, 10-193. **బౌలింగ్:** చాహర్ 3-0-24-1; బౌల్ట్ 2-0-21-0; బుమ్రా 4-0-44-1; శాంట్నర్ 4-0-43-2; హార్దిక్ 2-0-21-0; కర్ణ్ 4-0-36-3.

ఏకపక్షం!

- బెంగళూరు ఘన విజయం
- 9 వికెట్లతో రాజస్థాన్ చిత్తు
- జైస్వాల్ అర్ధ శతకం



సాల్ట్ (65) కోహ్లీ (62 నాటౌట్)

జైపూర్: ఫిల్ సాల్ట్ (33 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో 65), కోహ్లీ (45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 62 నాటౌట్) అర్ధ శతకాలతో చెలరేగడంతో.. ఐపీఎల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఘన విజయాన్ని నమోదు చేసింది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు 9 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది. తొలుత రాజస్థాన్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 173 పరుగులు చేసింది. యశస్వీ జైస్వాల్ (75), ధ్రువ్ జురెల్ (35 నాటౌట్), రియాన్ పరాగ్ (30) రాణించారు. క్రునాల్, భువనేశ్వర్ చెరో వికెట్ పడగొట్టారు. ఛేదనలో బెంగళూరు 17.3 ఓవర్లలో 175/1 స్కోరు చేసి గెలిచింది. దేవ్‌దత్ పడిక్కల్ (40 నాటౌట్) దూకుడుగా ఆడాడు. **సాల్ట్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'** దక్కింది.

ఆరంభం నుంచే బాదుడు..: రాజస్థాన్ బ్యాటర్లు తడబడిన పిచ్‌పై ఓపెనర్ సాల్ట్ భారీ షాట్లతో విరుచుకుపడడంతో మ్యాచ్ ఏకపక్షమైంది. మరో ఓపెనర్ కోహ్లీతో కలసి సాల్ట్ తొలి వికెట్‌కు 52 బంతుల్లో 92 పరుగులు జోడించడంతో.. బెంగళూరు అలవోకగా గెలిచింది. బౌండ్రీతో అర్ధ శతకం పూర్తి చేసుకొన్న సాల్ట్‌ను కార్తికేయ అవుట్ చేశాడు. అనంతరం వన్‌డౌన్‌లో వచ్చిన పడిక్కల్‌తో కలసి కోహ్లీ రెండో వికెట్‌కు అజేయంగా 83 పరుగులు జోడించడంతో.. బెంగళూరు మరో 15 బంతులు మిగిలుండగానే గెలుపుగీత దాటింది. ఈ క్రమంలో హసరంగ బౌలింగ్‌లో సిక్స్ బాదిన కోహ్లీ.. టీ20ల్లో తన వందో అర్ధ శతకాన్ని నమోదు చేశాడు.

శాంసన్ విఫలం..: ఓపెనర్ జైస్వాల్ అర్ధ శతకంతో ఆకట్టుకోగా.. జురెల్ ఫినిషింగ్ టచ్ ఇవ్వడంతో రాజస్థాన్ గౌరవప్రద స్కోరు చేసింది. ఆరు ఓవర్లు ముగిసే సరికి రాజస్థాన్ 45/0తో నిలిచింది. అయితే, ఆ తర్వాతి ఓవర్‌లో క్రునాల్ బౌలింగ్‌లో శాంసన్ స్టంపౌట్ కావడంతో.. తొలి వికెట్‌కు 49 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. వన్‌డౌన్‌లో వచ్చిన పరాగ్.. జైస్వాల్‌కు చక్కని సహకారం అందించాడు. ఈ క్రమంలో 13వ ఓవర్‌లో సింగిల్‌తో జైస్వాల్ ఫిఫ్టీ పూర్తి చేసుకోగా.. ఆ తర్వాతి ఓవర్‌లో పరాగ్‌ను యశ్ అవుట్ చేసి దెబ్బకొట్టాడు. ఇక, హాజెల్‌వుడ్ బౌలింగ్‌లో జైస్వాల్ ఎల్బీగా వెనుదిరిగాడు. 11 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద కోహ్లీ క్యాచ్‌వదిలేయడంతో బతికిపోయిన జురెల్..తర్వాత ధాటిగా ఆడడంతో స్కోరు 170 మార్క్ దాటింది.

కోహ్లీకి లైఫ్..: 7 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద సందీప్ బౌలింగ్‌లో కోహ్లీ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను పరాగ్ నేలపాలు చేశాడు. లాంగ్ ఆన్ నుంచి వచ్చిన పరాగ్.. నిర్లక్ష్యంగా క్యాచ్‌ను అందుకోవడంతో అది చేజారింది.

క్యాచ్ చేజార్చిన విరాట్..: ఫీల్డింగ్‌లో కోహ్లీ ఎంతో చురుగ్గా ఉంటాడనేది తెలిసిందే. అలాంటి విరాట్ చేతిలో పడ్డ బంతి కిందపడిపోవడంతో.. ఫ్యాన్స్ మండిపడుతున్నారు. 17వ ఓవర్‌లో జురెల్ కొట్టిన బంతిని బౌండ్రీ వద్ద నుంచి ముందుకు వచ్చిన కోహ్లీ పట్టినట్టేపట్టి వదిలేశాడు. దీంతో అభిమానులు సోషల్ మీడియాలో విమర్శలు గుప్పిస్తున్నారు.

స్కోరుబోర్డు

రాజస్థాన్: జైస్వాల్ (ఎల్బీ) హాజెల్‌వుడ్ 75, శాంసన్ (స్టంప్డ్) జితేష్ (బి) క్రునాల్ 15, పరాగ్ (సి) కోహ్లీ (బి) యశ్ 30, జురెల్ (నాటౌట్) 35, హెట్‌మయర్ (సి) పడిక్కల్ (బి) భువీ 9, రాణా (నాటౌట్) 4; **ఎక్స్‌ట్రాలు: 5; మొత్తం: 20 ఓవర్లలో 173/4; వికెట్ల పతనం:** 1-49, 2-105, 3-126, 4-169; **బౌలింగ్:** భువనేశ్వర్ 4-0-32-1, యశ్ దయాళ్ 4-0-36-1, హాజెల్‌వుడ్ 3-0-26-1, క్రునాల్ పాండ్యా 4-0-29-1, లివింగ్‌స్టోన్ 1-0-8-0, సుయాష్ శర్మ 4-0-39-0.

బెంగళూరు: సాల్ట్ (సి) జైస్వాల్ (బి) కార్తికేయ 65, కోహ్లీ (నాటౌట్) 62, పడిక్కల్ (నాటౌట్) 40; **ఎక్స్‌ట్రాలు: 8; మొత్తం: 17.3 ఓవర్లలో 175/1; వికెట్ల పతనం:** 1-92; **బౌలింగ్:** ఆర్చర్ 4-0-36-0, తుషార్ దేశ్‌పాండే 2-0-21-0, సందీప్ 2.3-0-29-0, తీక్షణ 2-0-21-0, కుమార్ కార్తికేయ 3-0-25-1, హసరంగ 3-0-33-0, పరాగ్ 1-0-10-0.

భారత్ కోసం ఎలక్ట్రిక్ కారు

తయారీపై నిస్సాన్ కసరత్తు.. 2027 నాటికి మార్కెట్లోకి



న్యూఢిల్లీ: జపాన్‌కు చెందిన ఆటోమొబైల్ దిగ్గజం నిస్సాన్ భారత మార్కెట్ కోసం అందుబాటు ధరల్లో విద్యుత్ కారు (ఈవీ) తయారీపై కసరత్తు చేస్తోంది. ఈ కారును 2026-27 ఆర్థిక సంవత్సరం చివరి కల్లా మార్కెట్లో విడుదల చేయాలని భావిస్తోంది. అలాగే ఏడు సీట్ల మల్టీ పర్పస్ వెహికల్ (ఎంపీవీ)ని ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో మార్కెట్లోకి తీసుకురావటంతో ఐదు సీట్ల ఎస్‌యూవీని వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు నిస్సాన్ మోటార్ ఇండియా ఎండీ సౌరభ్ వత్స వెల్లడించారు. భారత్‌లో వ్యాపార విస్తరణపై ప్రణాళికలు ప్రకటించిన నిస్సాన్.. కొత్త వాహనాలు మార్కెట్లోకి విడుదల చేయనున్నట్టు గతంలోనే ప్రకటించింది. ప్రస్తుతం కంపెనీ రెండు కాంపాక్ట్ ఎస్‌యూవీలు సరికొత్త మాగ్నైట్, ఎక్స్-ట్రయల్ విక్రయిస్తోంది. కాగా కొత్తగా విడుదల చేసే కార్లు రెండూ పూర్తిగా జపాన్ డీఎన్ఏ కలిగి ఉండడంతో పాటు బలమైన నిస్సాన్ టెక్నాలజీలు కలిగి ఉంటాయని సౌరభ్ పేర్కొన్నారు. భారత మార్కెట్లో ప్రవేశపెట్టాలనుకుంటున్న ఏడు సీట్ల కాంపాక్ట్ ఎస్‌యూవీ విడుదల తేదీని తదుపరి ప్రకటిస్తామని ఆయన చెప్పారు. ఈ ఏడాది దేశీయ అమ్మకాలు మూడు రెట్లు పెంచడంతో పాటు లక్ష ఎగుమతుల లక్ష్యం పెట్టుకున్నట్టు నిస్సాన్ ఇప్పటికే ప్రకటించింది.

అరబిందో 'రివారోక్సాబాన్'కు ఎఫ్‌డీఏ గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అరబిందో ఫార్మా మరో ఔషధాన్ని అమెరికాలో మార్కెట్ చేయబోతోంది. కంపెనీ అభివృద్ధి చేసిన 'రివారోక్సాబాన్' టాబ్లెట్లకు అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ మండలి (యూఎస్ ఎఫ్‌డీఏ) ఆమోదం తెలిపింది. దీంతో కంపెనీ ఈ ట్యాబ్లెట్లను తయారు చేసి, అమెరికాలో మార్కెట్ చేసేందుకు అవకాశం ఏర్పడింది. గుండెపోటు నివారణ, రక్తనాళాల్లో రక్తసరఫరా మెరుగుపరిచేందుకు ఈ ఔషధం ఉపయోగపడుతుంది. ప్రస్తుతం జాన్సెన్ ఫార్మా ఇంక్ ఈ ఔషధాన్ని 'క్సారెల్టో' అనే బ్రాండ్ పేరుతో అమెరికాలో 2.5 ఎంజీ సామర్థ్యాలతో విక్రయిస్తోంది. ఇప్పుడు అరబిందో ఫార్మా ఇవే టాబ్లెట్లను జెనరిక్ వెర్షన్‌లో 'రివారోక్సాబాన్' పేరుతో మార్కెట్ చేయబోతోంది. ఈ ఏడాది జూన్‌లోగా తమ టాబ్లెట్లను అమెరికా మార్కెట్లోకి విడుదల చేస్తామని వెల్లడించింది. 2025 ఫిబ్రవరితో ముగిసిన 12 నెలల కాలానికి గాను అమెరికాలో ఈ ఔషధ విక్రయాలు 850 కోట్ల డాలర్లు (సుమారు రూ.73,610 కోట్లు)గా ఉన్నాయి.

నేడు మార్కెట్లకు సెలవు

సోమవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్టాక్ మార్కెట్లు బీఎస్ఈ, ఎన్ఎస్ఈలకు సెలవు. కమోడిటీ, ఫారెక్స్ మార్కెట్లు కూడా పనిచేయవు. మంగళవారం మార్కెట్లు యధావిధిగా పనిచేస్తాయి.

సుంకాల అనిశ్చితి

కొద్ది కాలమే

కొద్ది నెలల్లో అన్నీ సర్దుకుంటాయి

టీసీఎస్ సీఈఓ కృతివాసన్



ముంబై: అమెరికా తాజా సుంకాల ప్రభావం భారత ఐటీ రంగంపై పెద్దగా ఉండదని దేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) భావిస్తోంది. ఈ సుంకాలతో నెలకొన్న అనిశ్చితి ప్రభావం తాత్కాలికమని టీసీఎస్ సీఈఓ,ఎండీ కృతివాసన్ చెప్పారు. వచ్చే కొద్ది నెలల్లోనే ఈ అనిశ్చితికి తెర పడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సుంకాల నేపథ్యంలో క్లయింట్లు ధరలు తగ్గించమని ఒత్తిడి చేస్తున్నట్టు వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. తమకైతే ఇప్పటి వరకు ఆ పరిస్థితి ఎదురు కాలేదన్నారు. నిజానికి తాము కొన్ని ప్రాజెక్టుల ధర స్వల్పంగా పెంచినట్టు కృతివాసన్ వెల్లడించారు.

జీడీపీ వృద్ధికి దెబ్బే మూడీస్

అమెరికా సుంకాలతో చైనా, భారత్‌తో సహా అనేక ప్రధాన ఆసియా దేశాల జీడీపీ వృద్ధి రేటు దెబ్బతినే ప్రమాదం ఉందని మూడీస్ రేటింగ్ హెచ్చరించింది. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం ముదిరినా ఆ ప్రభావం ఆసియా దేశాలపై తప్పదని కూడా స్పష్టం చేసింది.

బీటీఏతో మేలే

ట్రంప్ సుంకాలతో భారత కార్ల పరిశ్రమకు పెద్దగా వాటిల్లే నష్టమేమీ లేదని మెర్సిడెస్ బెంజ్ ఇండియా సీఈఓ, ఎండీ సంతోష్ అయ్యర్ తెలిపారు. మన దేశం నుంచి అమెరికాకు కార్ల ఎగుమతులు లేకపోవడమే ఇందుకు కారణమన్నారు. అయితే రూపాయి మారకం రేటు తగ్గటంతో దేశంలో లగ్జరీ కార్ల ధర మరింత పెరిగి ఆ ప్రభావం అమ్మకాలపై పడే ప్రమాదం ఉందన్నారు. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) దీర్ఘకాలంలో భారత్‌కు మేలు చేస్తుందన్నారు.

చైనా కంటే మన ఐఫోన్లే చౌక

ప్రతీకార సుంకాలను 90 రోజుల పాటు పక్కన పెడుతూ ట్రంప్ సర్కారు తీసుకున్న తాజా నిర్ణయం కూడా మన దేశానికి మేలు చేయనుంది. దీంతో మన దేశం ఐఫోన్లు, స్మార్ట్‌ఫోన్లు, టాబ్లెట్లు, ల్యాప్‌టాప్‌లు, ఎలక్ట్రానిక్ వినియోగ పరికరాలను చైనా కంటే 20 శాతం తక్కువ ధరకే అమెరికాకు ఎగుమతి చేయగలుగుతుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. చైనాపై ఇంకా 20 శాతం దిగుమతి సుంకాలు కొనసాగడం, మన దేశ ఉత్పత్తులపై ఎలాంటి సుంకాలు లేకపోవడం ఇందుకు కారణం. అమెరికా ఏటా 2,500 కోట్ల డాలర్ల (సుమారు రూ.2.16 లక్షల కోట్లు) విలువైన స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు దిగుమతి చేసుకుంటోంది. ఇది భారత్‌కు కలిసి వస్తుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

ఎఫ్‌పీఐల అమ్మకాలు రూ.31,575 కోట్లు

న్యూఢిల్లీ: విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) ఈ నెలలో ఇప్పటి వరకు భారత మార్కెట్ నుంచి రూ.31,575 కోట్లు ఉపసంహరించారు. అంతకు ముందు మార్చి 21 నుంచి 28 తేదీల మధ్య కాలంలో ఎఫ్‌పీఐలు నికరంగా రూ.30,927 కోట్లు ఇన్వెస్ట్ చేయడంతో మార్చి నెలలో తరలించిన నికర నిధుల విలువ రూ.3,973 కోట్లకు తగ్గింది. ఫిబ్రవరిలో రూ.34,574 కోట్లు, జనవరిలో రూ.78,027 కోట్ల మొత్తాలను ఎఫ్‌పీఐలు తరలించుకుపోయారు. దీంతో ఏడాది మొత్తం మీద ఎఫ్‌పీఐలు ఉపసంహరించుకున్న నిధుల పరిమాణం రూ.1.48 లక్షల కోట్లకు చేరింది.

- ఫార్మా సంస్థ రెమెడియం లైఫ్‌కేర్ లిమిటెడ్.. రైట్స్ ఇష్యూ ద్వారా రూ.49.19 కోట్లు సమీకరించనున్నట్లు ప్రకటించింది. ఈ ఇష్యూకు రికార్డు తేదీగా ఏప్రిల్ 15ను ఖరారు చేసింది. ఇష్యూలో భాగంగా రూ.1 ముఖ విలువతో కూడిన 49.19 కోట్ల షేర్లను జారీ చేయనుంది.
- ఉషా ఇంటర్నేషనల్ మార్కెట్లోకి ఏరోస్టైల్ కూలర్లను విడుదల చేసింది. 100, 50 లీటర్ల సామర్థ్యంతో ఇవి అందుబాటులో ఉండనున్నాయి.
- పాలీక్యాబ్ ఇండియా మార్కెట్లోకి సూపర్ ఆర్ఓఐ శ్రేణి ఫ్యాన్లను తీసుకువచ్చింది. నాలుగేళ్ల వారంటీ, బీఎల్‌డీసీ టెక్నాలజీతో కూడిన ఈ ఫ్యాన్లు 50 శాతం విద్యుత్‌ను ఆదా చేస్తాయని వెల్లడించింది.
- జేబీఎల్.. ట్యూన్ సీరిస్ 2 ఇయర్ బడ్స్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ బడ్స్ ధరలు రూ.9,499, రూ.11,999, రూ.10.499గా ఉన్నాయి.

బిజినెస్

23,200 పైన బుల్లిష్

(ఏప్రిల్ 15-17 తేదీల మధ్య వారానికి)



డా. భువనగిరి అమర్‌నాథ్ శాస్త్రి

అప్‌డేట్

గత వారం నిఫ్టీ : 22,829 (-76)

నిఫ్టీ గత వారం 21,744-22,924 పాయింట్ల మధ్యన కదలాడి 76 పాయింట్ల నష్టంతో 22,829 వద్ద ముగిసింది. ఈ వారాంతంలో 23,200 కన్నా పైన ముగిస్తే స్వల్పకాలానికి బుల్లిష్ అవుతుంది.

- 20, 50, 100, 200 రోజుల చలన సగటు స్థాయిలు 22,594, 22,763, 23,138, 22,806 వద్ద ఉన్నాయి. ఇవి నిరోధ, మద్దతు స్థాయిలుగా నిలుస్తాయి.

బ్రేకౌట్ స్థాయి: 23,200 బ్రేక్‌డౌన్ స్థాయి: 22,425
నిరోధ స్థాయిలు: 23,025, 23,125, 23,225 (22,925 పైన బుల్లిష్)
మద్దతు స్థాయిలు: 22,625, 22,525, 22,425 (22,725 దిగువన బేరిష్)

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	120	విజయవాడ	130
వరంగల్	120	గుంటూరు	127
కరీంనగర్	120	ఒంగోలు	127
మహబూబ్‌నగర్	120	చిత్తూరు	93
కర్నూలు	120	నెల్లూరు	98
విశాఖపట్నం	124	అనంతపురం	98
గోదావరి	130		

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



14వ తేదీ			
హైదరాబాద్	395	విజయవాడ	420
వరంగల్	397	గోదావరి	400
చిత్తూరు	460	విశాఖపట్నం	415
		దజను గుడ్లు రూ. 60	

'ఫారెక్స్'లో పెరిగిన పసిడి వాటా

- తగ్గిన అమెరికా ప్రభుత్వ బాండ్స్
- పెట్టుబడుల వ్యూహాలు మార్చిన ఆర్‌బీఐ



ముంబై: విదేశీ మారక ద్రవ్య (ఫారెక్స్) నిల్వల పెట్టుబడుల వ్యూహాన్ని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) మార్చింది. అమెరికా ప్రభుత్వ రుణ పత్రాల్లో (బాండ్స్) పెట్టుబడులు తగ్గించి పసిడిలో పెట్టుబడులు పెంచుతోంది. ఈ ఏడాది జనవరి నాటికి ఉన్న 63,060 కోట్ల డాలర్ల (సుమారు రూ.54.61 లక్షల కోట్లు) ఫారెక్స్‌లో 22,570 కోట్ల డాలర్లను (సుమారు రూ.19.54 లక్షల కోట్లు) అమెరికా ప్రభుత్వ రుణ పత్రాల్లో మదుపు చేసింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 1,040 కోట్ల డాలర్లు తక్కువ. అమెరికా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ తాజా వివరాలు విడుదల చేసింది.

8 నుంచి 11 శాతానికి పసిడి వాటా: ఇదే సమయంలో మొత్తం ఫారెక్స్ నిల్వల్లో పసిడి వాటా 8 శాతం నుంచి 11 శాతానికి చేరింది. ప్రస్తుతం ఆర్‌బీఐ వద్ద 879 టన్నుల పసిడి నిల్వలు ఉన్నాయి. గడిచిన 14 నెలల్లో 12 నెలలు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి నెలా సగటున 6.3 టన్నుల చొప్పున బంగారం కొనుగోలు చేసింది.

కారణాలు ఏంటి?

ఆర్‌బీఐ ఫారెక్స్ నిల్వల్లో అమెరికా ప్రభుత్వ రుణ పత్రాల వాటా తగ్గడానికి స్పష్టమైన కారణాలు తెలియడం లేదు. మారకం రేటులో మార్పులు లేదా అమ్మకం లేదా కాలం తీరిపోవడం కారణమై ఉండవచ్చని బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) ప్రధాన ఆర్థికవేత్త మదన్ సబ్నవిస్ చెప్పారు. ఏదేమైనా ఆర్‌బీఐ ఫారెక్స్ నిల్వలను ఒకటి రెండు పెట్టుబడులకే పరిమితం కాకుండా మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా పసిడి, యూరో, పౌండ్ వంటి ప్రత్యామ్నాయ పెట్టుబడుల్లోకి వివిధీకరిస్తోందన్నారు. ఇటీవల ప్రధాన కరెన్సీలతో డాలర్ మారకం రేటు గణనీయంగా తగ్గటం ఇందుకు కారణమై ఉండొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

నిరోధ స్థాయి 23,000

టెక్ వ్యూ



వి. సుందర్ రాజా

నిఫ్టీ గత వారం కనిష్ఠ స్థాయిల నుంచి బలమైన రికవరీ సాధించి వారం గరిష్ఠ స్థాయి 22,800 సమీపంలో ఆ స్థాయి కన్నా పైన క్లోజయింది. ఈ రికవరీతో తక్షణ ముప్పును కూడా తప్పించుకుంది. కాని ఈ బలమైన రికవరీ ప్రభావం వల్ల వచ్చే వారంలో పుల్‌బ్యాక్ రియాక్షన్ ఏర్పడవచ్చు. అంతే కాదు, గత వారంలో మార్కెట్ తీవ్ర ఆటుపోట్లకు, భారీ ఎగుడుదిగుడులక గురయినందు వల్ల ఈ వారంలో నిలదొక్కుకోవడం తప్పనిసరి. ఇప్పుడు పాజిటివ్ ట్రెండ్‌కు ఆస్కారం ఉన్నప్పటికీ కీలక స్థాయి 23,000 వద్ద కొంత నిరోధం ఎదురుకావచ్చు. ఈ వారంలో మూడే ట్రేడింగ్ దినాలున్నందు వల్ల కన్సాలిడేషన్‌కు కూడా ఆస్కారం ఉంది. 23,000 వద్ద నిఫ్టీ పరీక్షకు గురి కావచ్చు.

బుల్లిష్ స్థాయిలు: మరింత పాజిటివ్ ట్రెండ్‌లో ట్రేడయినట్టయితే 23,000 వద్ద స్వల్పకాలిక కన్సాలిడేషన్ ఏర్పడవచ్చు. 1,250 పాయింట్ల ర్యాలీ అనంతరం స్వల్పకాలిక లక్ష్యాన్ని కూడా చేరింది. మరింత స్వల్పకాలిక సానుకూలత కోసం ఈ నిరోధం కన్నా పైన పటిష్ఠంగా క్లోజ్ కావాలి.

బేరిష్ స్థాయిలు: 23,000 వద్ద విఫలమైతే అప్రమత్త సంకేతం ఇస్తుంది. మైనర్ మద్దతు స్థాయి 22,700 వద్ద విఫలమైతే మైనర్ బలహీనత ఏర్పడుతుంది. ప్రధాన మద్దతు స్థాయి 22,500. అంతకన్నా దిగజారితే స్వల్పకాలిక బలహీనత ఏర్పడుతుంది.

బ్యాంక్ నిఫ్టీ: ఈ సూచీ కూడా మంచి ర్యాలీ సాధించినా 500 పాయింట్ల నష్టంతో 51,000 సమీపంలో క్లోజయింది. ఇక్కడ పరీక్ష ఎదుర్కొనవచ్చు. నిరోధ స్థాయిలు 51,600, 52,000. మైనర్ మద్దతు స్థాయి 50,600 వద్ద విఫలమైతే మైనర్ బలహీనతకు ఆస్కారం ఉంటుంది.

పాటర్న్: మార్కెట్ ప్రస్తుతం 23,000 సమీపంలో 25, 50 డీఎంఏల వద్ద పరీక్ష ఎదుర్కొంటోంది. భద్రత కోసం ఇక్కడ నిలదొక్కుకోవడం తప్పనిసరి. ఇదే స్థాయిలో "అడ్డంగా ఏర్పడిన రెసిస్టెన్స్ ట్రెండ్‌లైన్" వద్ద బ్రేకౌట్ సాధిస్తే మరింత స్వల్పకాలిక సానుకూల సంకేతం ఇస్తుంది.

టైమ్: ఈ సూచీ ప్రకారం గత వారంలో బాటమ్ ఏర్పడింది. సాధారణ పరిస్థితుల్లో తక్షణ డౌన్ ట్రెండ్ ముప్పు ఉండకపోవచ్చు.

సోమవారం స్థాయిలు	
నిరోధం	22,930, 23,000
మద్దతు	22,780, 22,700

అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి

టీడీపీ జిల్లానాయకుడు కొండబాల కరుణాకర్

తిరుమలాయపాలెం, ఏప్రిల్13(ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలందరికి పక్కాగృహాలు, ఇళ్లస్థలాలు, రేషన్‌కార్డులు అందించాలని టీడీపీ జిల్లానాయకుడు కొండబాల కరుణాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం తిరుమలాయపాలెంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పార్టీలకతీతంగా ఇవ్వాలన్నారు. ఇళ్లస్థలాలు రేషన్‌కార్డులు కూడా ఇంటింటి సర్వేచేసి పేదలకు అందించాలన్నారు రాజీవ్ యువవికాసం పథకం కింద దరఖాస్తు చేసుకున్నవారందరికి రుణాలు ఇవ్వాలన్నారు. దరఖాస్తు గడువును పెంచాలని కోరారు. ఈసమావేశంలో కొప్పుల వెంకటరావు, మల్లిడి భాగ్యమ్మ, నాగేశ్వరరావు, రమేష్, పాల్గొన్నారు.

అనాథలకు భోజన ప్యాకెట్ల పంపిణీ



భోజన ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఖమ్మంచర్చికాంపౌండ్,ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): బీఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా ఆదివారం ముందస్తుగా బాలు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ట్రస్టు చైర్మన్ చెరుకుపల్లి బాలు ఆధ్వర్యంలో ఖమ్మంనగరంలోని చర్చికాంపౌండ్ సీఎస్ఐ చర్చి వద్ద భిక్షాటన చేసే వృద్ధులు, వికలాంగులకు, పండ్లు, భోజన ప్యాకెట్లను వితరణగా అందించారు. మానవతాదృక్పథంతో అభాగ్యులకు తమ ట్రస్టు తరుపున వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సీహెచ్ ప్రవళిక, పంది వేణు, కే.సైదులు, సీతారాములు, గట్టికొండ చుక్కయ్య, పడిశాల వీరస్వామి, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్ రెడ్డికి స్వాగతం

ఖమ్మంరూరల్, ఏప్రిల్13(ఆంధ్రజ్యోతి): బీజేపీ జాతీయ నాయకుడు, పొంగులేటి సుధాకర్‌రెడ్డి ఆదివారం జిల్లాకు చేరుకున్నారు. ఖమ్మంరూరల్ మండలం, తెల్దారుపల్లి స్టేజీ వద్ద పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. స్టేజివద్ద ఉన్న శివాలయంలో సుధాకర్‌రెడ్డి పూజలు చేశారు.

రైతుబజార్ల కన్నా అధిక ధరలు

- ప్రధాన కూరగాయల మార్కెట్‌లో 'రిటైల్' దోపిడీ
- ఎక్కువ ధరలతో వినియోగదారుల జేబుకు చిల్లు
- వ్యాపారులకు దుకాణాలు, రైతులకు మరుగుదొడ్ల వద్ద అమ్మకాలు



ఖమ్మంమార్కెట్, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి); నగరంలోని రాపర్తినగర్‌లో గల ప్రధాన కూరగాయల మార్కెట్‌లోని 'రిటైల్' మార్కెట్‌లో నిలువు దోపిడీ జరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడి రిటైల్‌కౌంటర్లలో వారు అమ్మే కూరగాయల ధరలను చూసి వినియోగదారులు బెంబేలెత్తి పోతున్నారు. వాస్తవానికి అక్కడే ప్రక్కన ఉన్న హోల్‌సేల్ మార్కెట్‌లో కూరగాయలు కొనుగోలు చేసి చెంతనే ఉన్న రిటైల్ మార్కెట్‌లో అమ్మకాలు చేస్తుంటారు. కాగా హోల్‌సేల్ మార్కెట్ వద్ద తక్కువ ధరలకు లభిస్తాయని అనుకున్న వినియోగదారుల ఆశలు అక్కడి ధరలతో అడియాశలు అవుతుండటం విశేషం. రిటైల్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా ధరలకు అమ్మకాలు జరుపుతుండటంతో వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారు.

అధిక ధరలు

రైతుబజార్‌లకన్నా 'రిటైల్' కూరగాయల మార్కెట్‌లో ఎక్కువ ధరలకు కూరగాయలు కొనాల్సి వస్తుందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా రిటైల్ మార్కెట్‌లో అమ్మే వ్యాపారులు, రైతుబజార్‌లో కూరగాయలు అమ్మే వారు సైతం ఇక్కడి హోల్ సేల్ మార్కెట్‌లోనే నిత్యం కూరగాయలు కొనుగోలు చేస్తుంటారు. రైతుబజార్‌లలో మాత్రం హోల్‌సేల్ ధరకు రవాణా,తరుగు, లాభం ఖర్చులు జమ చేసి కిలోకు రూ.4నుంచి రూ.6వరకు అదనంగా బోర్డుపై రాస్తారు. కాగా ఇక్కడి రిటైల్ మార్కెట్‌లో రైతుబజార్‌లోని బోర్డు ధరల కన్నా రెండురెట్లు ధరలు అధికంగా ఉంటున్నాయని వినియోగదారులు చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. రిటైల్ మార్కెట్ నుంచి నగరంలోని ఇతరత్రా వీధి వ్యాపారులు, చిన్న, చితకా దుకాణాలు, తోపుడు బండ్లపై అమ్మే వారు సైతం ఇక్కడి వ్యాపారుల వద్దనే కొనుగోలు చేస్తారు. వారికీ తక్కువ ధరలకీ అమ్మకాలు చేయరు.

రైతులకు మాత్రం మరుగుదొడ్ల వద్దనే చోటు

పంట పండించే రైతులకు రిటైల్ కూరగాయల మార్కెట్‌లో విచిత్ర పరిస్థితులు ఎదురవుతున్నాయి. మారుబేరం చేస్తూ అధిక ధరలకు అమ్మే వ్యాపారులకు రిటైల్ మార్కెట్‌లో దర్జాగా స్టాళ్లు ఉండగా పంట పండించి అమ్ముకుందామని ఖమ్మం చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వచ్చే రైతులకు మాత్రం మరుగుదొడ్ల వద్ద అమ్ముకోవాలని మార్కెట్ అధికారుల ఆదేశాలు. దీంతో రైతులు తాము పండించిన ఆకు కూరలు, ఇతరత్రా కూరగాయలు మరుగుదొడ్ల వద్ద వచ్చే కంపు వాసనకు వినియోగదారులు రావట్లేదని వారు వాపోతున్నారు.

ధరల బోర్డు ఏర్పాటు చేయాలి

సీహెచ్. నాగేశ్వరరావు, వినియోగదారుడు, ఖమ్మం



ఇక్కడి మార్కెట్‌లో ధరలు అధికంగా ఉంటున్నాయి. మా ఇండ్లలో, తెలిసిన వారి ఇండ్లలో ఏదైనా పంక్షన్లు, చిన్నపాటి పార్టీలు ఉండటం వల్ల ఎక్కువ మొత్తంలో తప్పని సరి పరిస్థితుల్లో కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఇక్కడ అర్జెంటుగా ధరల బోర్డు ఏర్పాటు చేయాలి. వినియోగదారులకు వాస్తవ ధరలు తెలియక భారీగా నష్టపోతున్నారు.

ధాన్యం కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీ రఘురాంరెడ్డి



ఖమ్మంరూరల్,ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ రఘురాంరెడ్డి సూచించారు. మండల పరిధిలోని వాల్యాతండాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఎంపీ రఘురాంరెడ్డి ప్రారంభించారు. కొనుగోళ్లలో జాప్యం జరగకుండా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా మట్టల ఆదివారం

తిరుమలాయపాలెం, ఏప్రిల్13(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం క్రైస్తవులు మట్టల ఆదివారం పండుగను జరుపుకున్నారు. పిండిప్రోలు, తిరుమలాయపాలెం, హైదరసాయిపేట, బీరోలు, మేడిదపల్లి, సుబ్లేడు తదితర గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పురవీధుల్లో క్రైస్తవులు మట్టలు పట్టుకుని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో చర్చి పాస్టర్లు జార్జి, ప్రకాష్, మత్తయి, జీవరత్నం, కృపారక్షణ, సామేలు పాల్గొన్నారు.

నేటితో రాజీవ్ యువ వికాసం తుది గడువు

- నేడు కేఎంసీ కార్యాలయంలో ధ్రువపత్రాలు స్వీకరణ
- మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఉద్యోగులు

ఖమ్మంసంక్షేమవిభాగం, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు సోమవారంతో గడువు ముగుస్తోంది. జిల్లాలో ఎక్కువ జనాభా ఖమ్మం నగరంలో ఉంది. తాజా లెక్కల మేరకు 5లక్షలకు పైగా జనాభా ఉన్నారు. ముస్లీం, క్రిష్టియన్ మైనార్టీల సంఖ్య కూడా పెరిగింది. ఈక్రమంలో ఖమ్మం నగరంలో రాజీవ్ యువవికాసం దరఖాస్తుల సంఖ్య గణనీయంగా అందాయి. దీంతో ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ అభిషేక్ అగస్త్య మెప్మా ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయించారు. కులాల వారీగా రికార్డులు నమోదు చేస్తూ దరఖాస్తులు స్వీకరణ చేస్తున్నారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కమిషనర్ అభిషేక్ అగస్త్య, మేయర్ పునుకొల్లు నీరజ సైతం కేఎంసీలోని రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లను పరిశీలించారు. దరఖాస్తుదారులకు రశీదులు ఇవ్వాలని దరఖాస్తుదారులతో ధ్రువీకరణ సంతకాలు తీసుకోవాలని సూచించారు. శనివారం సెలవు అయినా 1,011 దరఖాస్తులు స్వీకరించారు.సోమవారంతో గడువు ముగుస్తోంది. సోమవారం సెలవ్‌రోజు అయినా ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేకంగా కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దరఖాస్తులను స్వీకరించేందుకు కమిషనర్ అభిషేక్ అగస్త్య ఏర్పాట్లు చేశారు.

ఇప్పటి వరకు 6,166 దరఖాస్తులు..

ఆదివారం వరకు6,166 రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు కేఎంసీ కార్యాలయంలో ఆశావాహులు అందించారు. ఎస్సీ 1,332, ఎస్టీ 389, బీసీ 2,951,ఓసీ261, మైనార్టీ1,173, క్రిష్టియన్ మైనార్టీ7, దివ్యాంగులు 44, ఇతరులు9 దరఖాస్తు చేశారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఖమ్మంచర్చికాంపౌండ్, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్, రాష్ట్రస్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు కోరారు. ఈనెల 21న సికింద్రాబాద్‌లో జరిగే ప్లీనరీని విజయవంతం చేయాలని కోరుతూ చేపట్టిన తెలంగాణ ఉద్యమకారుల చైతన్యయాత్ర ఆదివారం ఖమ్మం చేరుకుంది. ఈసందర్భంగా నగరంలోని అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేవీ కృష్ణారావు, ఫోరంఉమ్మడి జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆర్థిక సాయం



ఖాదర్‌కు నగదు అందిస్తున్న సభ్యులు

నేలకొండపల్లి, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి):భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఇద్దరికి ఆర్థిక సాయం అందించారు. నేలకొండపల్లి సత్యసాయిబాబా మందిరంలో జరిగిన కార్యక్రమంలో సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో కంటింజెంట్ వర్కర్‌గా పని చేస్తున్న షేక్.ఖాదర్ భార్య ఇటీవల రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఖాదర్ భార్య లాల్‌బీ వైద్య ఖర్చుల కోసం రూ.5వేలు అందజేశారు. ఇటీవలనే ఇల్లు కాలిపోయిన కస్తూరి పద్మకు రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి రామారావు(ప్రకాశరావు),ఉపాధ్యక్షుడు తెలగొర్ల లింగస్వామి, కోశాధికారి దండా రవీంద్రబాబు, కార్యదర్శి గెల్లా వెంకటరమణగుప్తా, మాజీ అధ్యక్షుడు యలమద్ది లెనిన్, గెల్లా జగన్మోహన్‌రావు, భవనాశి దుర్గారావు, గరిణె వెంకటేశ్వర్లు, నంచర్ల దేవీప్రసాద్‌కనపర్తి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం



పరీక్షలు చేస్తున్న వైద్యులు

నేలకొండపల్లి, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. మధుమేహం, బీపీతో పాటుగా ఇతర సాధారణ జబ్బులకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. మొత్తం 143 మందికి వివిధ రోగాలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ,షుగర్‌కు నెలకు సరిపడా మందులను కేవలంరూ.100లకే అందించారు. వైద్యులు కొల్లి అనుదీప్, కురెల్లి పవన్ కల్యాణ్, యంబీబీఎస్‌లు వైద్యపరీక్షలు నిర్వహించారు. గ్రామీణ వైద్యులు వైద్యసేవలందించటంలో వైద్యులకు సహకరించారు. ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, కార్యదర్శి కొప్పుల వెంకట్రామిరెడ్డి, సభ్యులు మంకెనపల్లి నర్శింహారావు, సామాల మల్లికార్జున్, వల్లంచెట్ల భాస్కరరావు, షేక్.జమాల్ పాషా, బొడ్డు బాబూరావు, ఏలూరి కోదండ రామారావు వలంటీర్లుగా పని చేశారు.

సీపీఎం నాయకురాలు పద్మకు నివాళి

తిరుమలాయపాలెం, ఏప్రిల్13(ఆంధ్రజ్యోతి):మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన సీపీఎం నాయకురాలు అంగడి పద్మ (50)ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో వివిధపార్టీల నేతలు ఘననివాళులర్పించారు. ఆమె కొంతకాలంగా అనార్యోంతో బాధపడుతున్నారు. ఆమె భర్త వీరస్వామి పిండిప్రోలు సర్పంచిగా పనిచేసిన కాలంలో ఆయనకు చేదోడువాదోడుగా ఉంటూ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గాపాల్గొన్నారు. కాగా ఆమె భౌతికకాయాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి బండి రమేష్, ఎస్‌డీ బసీరుద్దీన్, కొమ్ము శ్రీను, ఇజ్రాయేల్, కమ్మకోమటి నాగేశ్వరరావు, రాయలరాజా, పి.వెంకటస్వామి, యడ్లపల్లి నవీన్, ఎ.నరసయ్య, బి.రమేష్, కాంపాటి బాబురావు తదితరులు నివాళులర్పించారు.

జిల్లా పరిషత్‌కు దుమ్ము

- కార్యాలయంలో కళావిహీనంగా పరిసరాలు
- అస్తవ్యస్తంగా నిర్వహణ



ఖమ్మంకలెక్టరేట్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాప్రజాపరిషత్‌కు పాలకవర్గం లేక దాదాపు 7నెలలు దాటిపోయింది. ప్రత్యేక అధికారుల పాలన ఎలా ఉంటుందో...! జనానికి రుచి చూపిస్తున్నారు... జడ్పీపాలక వర్గం ఉన్నన్నాళ్లు ఎవరో ఒకరు సందర్శకులు వచ్చే వారు... పాలక వర్గ సభ్యులు వస్తూండే వారు.. దీంతో నిర్వహణ ఉండేది. కానీ పాలకవర్గం గడువు మీరిన తర్వాత పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఎంతో ప్రాముఖ్యత కలిగిన సమావేశ మందిరానికి తలుపులు దుమ్ముకొట్టుకుపోయి కళావిహీనంగా దర్శనం ఇస్తున్నాయి. అంతే కాదుతలుపులు మరమ్మత్తులకు గురయ్యాయి. మరుగుదొడ్డి పనిచేయడంలేదు.. దీనికి తలుపులు అడ్డం పెట్టారు. ఇక పరిసరాల పరిస్థితి అధ్వానంగా మారింది. కుక్కలకు ఆలవాలమైంది. చెత్తాచెదారం పేరుకు పోతున్నాయి.. మోటారు వాహనాల స్టాండులోనూ సిమ్మెంట్ పగిలిపోయింది. జిల్లా పరిషత్ ఉన్నతాధికారులున్నప్పటికీ వీటిని ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. జడ్పీ సంరక్షకులు ఉన్నవాటిని కాపాడుతున్నారు.. తప్ప వాటి నిర్వహణకు ప్రత్యేకంగా నిధులు లేకపోవడం కారణంగా మరమ్మత్తులు.. ఇతరత్రా పనులు చేయలేక పోతున్నారని తెలుస్తోంది. ఇప్పటికైనా జడ్పీలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు.




దుమ్ముతో నిండిన తలుపులు, దోర్లు



అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలు



పార్కింగ్ ప్రదేశం

వేదపాఠశాలకు తుమ్మల శంకుస్థాపన

సత్తుపల్లి, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి మండలం బుగ్గపాడులో శ్రీ విశ్వధర్మ క్షేత్రం ఆవరణలో నిర్మించనున్న వేదపాఠశాలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం శంకుస్థాపన చేశారు. శివాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కమిటీ సభ్యులు స న్మానించారు. వేదాలతో పాటు ఇతర సంప్రదాయాలకు సంబంధించిన జ్ఞానా న్ని పొందే అవకాశం ఈ పాఠశాలల ద్వారా ఉంటుందని, ఈ సందర్భంగా వేదపాఠశాలను నిర్మిస్తున్న నిర్వాహకులు వెల్లటూరి ప్రసాదాచార్యులును అభినందించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. పాఠశాల నిర్మాణానికి గ్రామానికి చెందిన తుమ్మూరి రవీంద్రబాబు,మాధవి దంపతులు రూ.25వేలు వితరణగా అందజేశారు.

'న్యాయవాద చట్ట బిల్లును సవరించాలి'



ఎంపీకి వినతిపత్రం సమర్పిస్తున్న న్యాయవాది దిలీప్

ఖమ్మంలీగల్,ఏప్రిల్13(ఆంధ్రజ్యోతి): న్యాయవాద చట్ట బిల్ 2025లో ఉన్న లోపాలను సరిచేసి లోక్‌సభలో చర్చించి న్యాయవాదులకు న్యాయం జరిగేవిధంగా చూడాలని ఎంపీ రఘురామ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. న్యాయవాద నోటరీ నోటిఫికేషన్ 2021లో సుమారు 1900 మంది న్యాయవాదులు తెలంగాణ నుంచి దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటి వరకు ఇంటర్వ్యూ తేదీ ప్రకటించకపోటంలో ఆందోళన చెందుతున్నారని వివరించారు. వీటిపై లోక్‌సభలో చర్చించేలా చర్యలు తీసుకోవాలని, నూతనంగా ప్రవేశపెట్టిన క్రిమినల్ మేజర్‌యాక్ట్‌లో కొన్ని సవరణలు చేయాలని విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించి లోక్‌సభ సమావేశాల్లో పలు అంశాలపై చర్చిస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో న్యాయవాది తాళ్లూరి దిలీప్, పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఐదు రాష్ట్రాల కబడ్డీ విజేత సూర్యాపేట

తల్లాడ,ఏప్రిల్13(ఆంధ్రజ్యోతి): తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో నిర్వహించిన ఐదు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీల్లో సూర్యాపేట జట్టు విజేతగా నిలిచింది. ఈనెల 10నుంచి మూడురోజులపాటు నిర్వహించిన తెలంగాణ, ఆం ధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల స్థాయి పోటీలు శనివారం రాత్రితో ముగిశాయి. తూర్పుగోదావరి జిల్లా జట్టు రెండోబహుమతి, కర్ణాటక మూడోబహుమతి, మిషన్ ఆంధ్రప్రదేశ్ జట్టు నాల్గోబహుమతి, కొత్తగూడెంజట్టు ఐదోబహుమతి గెల్చుకున్నాయి.

వైరాకు రెండు విద్యుత్‌సబ్‌స్టేషన్లు

వైరా, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): వైరా మునిసిపాలిటీ అలాగే మండలంలో రెండు 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరయ్యాయని వైరా ట్రాన్స్‌కో డీఈ బండి శ్రీనివాసరావు తెలిపారు. వైరా మునిసిపాలిటీ పరిధిలో శాంతినగర్‌లో, మండలంలోని రెబ్బవరంలో సబ్‌స్టేషన్లు ఏర్పాటుచేస్తామని పేర్కొన్నారు.ఒక్కోసబ్‌స్టేషన్‌కు రూ.మూడుకోట్ల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఒక్కో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ఎకరం చొప్పున స్థలాన్ని ప్రభుత్వం సమకూర్చాల్సి ఉంది.

భరతనాట్యంలో చిన్నారుల ప్రతిభ

ఖమ్మం ఖనాపురంహవేలి,ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): సింహాచలంలో వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం జరిగిన చందనోత్సవం వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం నగరానికి చెందిన అభినయ రుద్రనాట్యాలయ విద్యార్థులు భరతనాట్యంలో నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. నాట్యంలో ప్రతిభ చాటారు. అనంతరం భరతనాట్య గురువు కణతాల ఫణిల్‌తోపాటు విద్యార్థులకు దేవస్థానం అధికారులు స్వామివారి ప్రతిమ, ప్రశంసా పత్రం అందజేశారు. వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు లక్ష్మి, రోనిక, శాన్వీ, ప్రహర్షిత, అక్షర, రిత్విక, రోనిక, హాసిని, సరయు తదితరులు పాల్గొన్నారు.



సత్తుపల్లిలో మట్టల పండుగ

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏసు పడిన శ్రమలను గుర్తుచేస్తూ ఆదివారం సత్తుపల్లిలో మట్టల ఆదివారం పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులు పురవీధులలో ఏసు నామాన్ని కీర్తిస్తూ.. ప్రదర్శనలు తీశారు. ధానదర్మాలతో ఉపవాస దీక్షలో పాల్గొంటున్న వారిని పాస్టర్లు అభినందించారు.



సత్తుపల్లిలో నిర్వహించిన ప్రదర్శన

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం

» డిప్యూటీ స్పీకర్ భట్టి విక్రమార్క » పలు గ్రామాలలో బీటీ రోడ్లకు శంకుస్థాపన



ఆత్కూరు గ్రామంలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న భట్టి

మధిర రూరల్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, అభివృద్ధే ధ్యేయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం మధిర మండలం వంగవీడు, కృష్ణాపురం, ఆత్కూరు గ్రామాల్లో ఆయన పర్యటించారు. వంగవీడు-నక్కలగరుబు రూ.2.5కోట్లు, కృష్ణాపురం-భగవాన్లపురం రూ.3కోట్లు, ఆత్కూరులో ఆర్అండ్బీ రోడ్డు నుంచి ముస్లిం కాలనీ వరకు రూ.4.5కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం నడుస్తోందన్నారు. పేద వర్గాలకు కావల్సిన ప్రతి అవసరాన్ని ప్రభుత్వం తీరుస్తుందన్నారు. మాట ఇచ్చిన విధంగా ప్రభుత్వం అన్ని పథకాలను అమలుచేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. బీటీ రోడ్డు పనులను నాణ్యతతో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, మునిసిపల్ కమిషనర్ సంపత్, తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పీఆర్ డీఈ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

భట్టిని కలిసిన కిష్టారం బాధితులు

సత్తుపల్లిరూరల్: సింగరేణిలో సైలోబంకర్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. సైలోబంకర్ కారణంగా శ్వాసకోశ, అనారోగ్య సమస్యలతో పాటు చాలా మంది మృతిచెందారని, తమకు పునరావాసం కల్పించాలని, లేకుంటే సైలోబంకర్ను తొలగించాలని వినతిపత్రం ద్వారా పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన ఆయన సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. ఈ విషయాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.

కోర్టు బిల్డింగ్ పనులు ప్రారంభించాలి

భట్టిని కోరిన 'బార్' ప్రతినిధులు



భట్టిని కలిసిన 'బార్' ప్రతినిధులు

మధిరటౌన్, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): మంజూరైన మధిర కోర్టు నూతన బిల్డింగ్ పనులను వెంటనే ప్రారంభించేలా చూడాలని మధిర బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేశారు. ఆదివారం మధిరలో భట్టిని నూతనంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బోజడ్ల పుల్లారావు కలిసి కోర్టు భవనానికి నిధులు మంజూరు చేయించి ఏడాది కావస్తోందని, ఇంకా పనులు ప్రారంభం కాలేదని ఆయనకు గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కట్టా పూర్ణచందర్రావు, దిరిశాల జగన్మోహన్ రావు, చావలి రామరాజు, నెల్లూరి రవి, నంబూరు జనార్ధన్రావు తదితరులు పాల్గొన్నారు.

వేదపాఠశాలకు తుమ్మల శంకుస్థాపన



శివాలయంలో మంత్రి తుమ్మల పూజలు

సత్తుపల్లి, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి మండలం బుగ్గపాడులో శ్రీ విశ్వధర్మక్షేత్రం ఆవరణలో నూతనంగా నిర్మించనున్న వేదపాఠశాలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శివాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. వేదాలతో పాటు ఇతర సంప్రదాయాలకు సంబంధించిన జ్ఞానాన్ని పొందే అవకాశం ఈ పాఠశాలల ద్వారా ఉంటుందని, ఈ సందర్భంగా వేద పాఠశాలను నిర్మిస్తున్న నిర్వాహకులు వెల్లటూరి ప్రసాదాచార్యులను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా శంకుస్థాపన కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. పాఠశాల నిర్మాణానికి గ్రామానికి చెందిన తుమ్మూరి రవీంద్రబాబు, మాధవి దంపతులు రూ.25వేలు వితరణగా అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

శ్రీవారిని దర్శించుకున్న న్యాయమూర్తి



ఆలయంలో పూజలు చేస్తున్న న్యాయమూర్తి కుటుంబ సభ్యులు

ఎర్రుపాలెం, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా నూజివీడు స్పెషల్ కోర్టు జడ్జి వి.కృష్ణమూర్తి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ పురోహితులు సంప్రదాయబద్ధంగా ఆయన్ను ఆలయంలోకి స్వాగతించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయంతోపాటు ఉపాలయాలను కూడా ఆయన దర్శించుకున్నారు. అర్చకులు ఆశీర్వచనం చేసి శ్రీవారి శేషవస్త్రాలను ప్రత్యేక ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, సూపరింటెండెంట్ కె. విజయకుమారి, ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను జయప్రదం చేయండి: సండ్ర



మాట్లాడుతున్న సండ్ర

పెనుబల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 27న వరంగల్లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సండ్ర వెంకటవీరయ్య బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ముత్తగూడెంలో కర్నాటి భూమారెడ్డి మామిడితోటలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వనజీవి రామయ్యకు సంతాపం తెలిపారు. వరంగల్లో జరిగే రజతోత్సవ సభలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కనగాల వెంకట్రావ్, చెక్కిలాల మోహన్రావు, లక్ష్మణ్రావు, లక్కినేని వినీల్, మందడపు అశోక్కుమార్, గోదా చెన్నారావు, కనగాల సురేష్బాబు పాల్గొన్నారు. అనంతరం కొప్పుల గోవిందరావు మనువడు సాయిహర్షిత్ అన్నప్రాశన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

జయప్రదం చేయాలి

ఏన్కూరు: ఈ నెల 27న ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్లాల్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సాయితాగూర్ ఫంక్షన్హాల్లో ముఖ్యకార్యకర్తల జనసమీకరణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాదావత్ బుజ్జి, మండల నాయకులు బాదావత్ బాలాజీ, వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, చీటి కోటేశ్వరరావు, పూర్ణకంటి నాగరాజు ఇంజం పుల్లయ్య, భూక్యా బాలాజీ, గుగులోత్ ప్రసాద్, గడ్డం తిరుమలరావు, పటాన్ జలాల్ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

భారీ ఎత్తున తరలాలి

కొణిజర్ల: ఈ నెల 27న వరంగల్జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్లాల్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం కొణిజర్లలో బోడపోతుల బాబు నివాసం వద్ద జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రజతోత్సవ సభ పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాబు, వెంకటేశ్వర్లు, కిలారు కిరణ్, జడ మల్లేశ్రావు, రాయల నాగయ్య, పొట్లపల్లి జీడయ్య, బాబులాల్, తదితరులు పాల్గొన్నారు.

ఐదు రాష్ట్రాల కబడ్డీ విజేత సూర్యాపేట

తల్లాడ, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో నిర్వహించిన ఐదు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీల్లో సూర్యాపేట జట్టు విజేతగా నిలిచింది. ఈనెల 10నుంచి మూడురోజులపాటు నిర్వహించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల స్థాయి పోటీలు శనివారం రాత్రితో ముగిశాయి. ఈ పోటీల్లో తూర్పుగోదావరి జిల్లా జట్టు రెండో బహుమతి, కర్ణాటక జట్టు మూడో బహుమతి, మిషన్ ఆంధ్రప్రదేశ్ జట్టు నాల్గో బహుమతి, కొత్తగూడెం జట్టు ఐదో బహుమతి, వైజాగ్ వారియర్ జట్టు ఆరో బహుమతులను గెల్చుకున్నాయి. విజేతలకు డాక్టర్ భాస్కర్రెడ్డి, డాక్టర్ సుధాకర్రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కబడ్డీ పోటీల నిర్వాహకులు శేషిరెడ్డి, చలపతిరెడ్డి, రామిశేషిరెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రైల్వే గేట్ను పరిశీలించిన ఖమ్మం ఎంపీ



గేట్ వద్ద పరిశీలిస్తున్న ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి

కారేపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గాంధీనగరం రైల్వే గేటును ఆదివారం ఖమ్మం ఎంపీ రామసాయం రాఘురాంరెడ్డి పరిశీలించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతున్న సమయంలో కొత్తగూడెం నుంచి డోర్నకల్ వైపు ప్యాసింజర్ రైలు వస్తుండగా గేటు మూసివేశారు. ఈ సందర్భంలో కారులోనుంచి కిందికి దిగిన ఎంపీ గేటు మన్ వద్దకు వచ్చి మాట్లాడారు. ఈ రైల్వే లైన్మార్గంలో నడిచే రైళ్ల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇక్కడ ఏ రైళ్లు ఆగుతున్నాయని తెలుసుకుని, అన్ని రైళ్లు ఇదే స్టేషన్లో ఆగేలా చూస్తానని అక్కడున్న ప్రజలతో అన్నారు.

బేతుపల్లిలో ఘనంగా తిరునాళ్లు

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): కోరిన కోర్కెలు తీర్చే అంకమ్మతల్లికి తిరునాళ్లు ఘనంగా సాగుతున్నాయి. మండలంలోని బేతుపల్లిలో వేంచేసియున్న 200 ఏళ్ల చరిత్ర కలిగిన బేతుపల్లి అంకమ్మతల్లి తిరునాళ్ల మహోత్సవాలలో భాగంగా వేలాది మంది భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి నిర్వహించిన బద్దెగొర్రె కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని తిలకించారు. సాయంత్రం చంద్రపట్నం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం రాత్రి వరకు తిరునాళ్లు కొనసాగిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమాలకు భక్తులు భారీగా హాజరవుతున్నారు.

కన్నుల పండువగా తిరు కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

తల్లాడ, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): తల్లాడ మండలం కుర్నవల్లిలోని స్వయంభూ వేంకటాచలపతి స్వామివారి తిరు కల్యాణ మహోత్సవం శనివారం రాత్రి కన్నుల పండుగగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ అయిలూరి శేషిరెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు వరప్రసాదాచార్యులు కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. మంగాలక్ష్మీ సమేత వేంకటాచలపతి స్వామివారి తిరు కల్యాణాన్ని వీక్షించేందుకు తల్లాడ, వైరా, కల్లూరు మండలాల నుంచి ఐదువేలమందికి పైగా భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా వేంకటాచలపతి, సీతారామా కోలాట బృందాలు కోలాట నృత్యాలు ప్రదర్శించారు. భారీగా బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా భక్తులకు మహాఅన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు అయిలూరి వెంకటకోటారెడ్డి(బాబు), శేగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కట్టా దర్గారావు, పోతురాజు కోటయ్య, వెంకటయ్య, అయిలూరి శివారెడ్డి, శీలం సిద్ధారెడ్డి, దూళ్ల జనార్ధన్, అయిలూరి చలపతిరెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వైరాకు రెండు విద్యుత్ సబ్స్టేషన్లు మంజూరు

వైరా, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): వైరా మునిసిపాలిటీ అలాగే మండలంలో రెండు 33/11కేవీ విద్యుత్ సబ్స్టేషన్లు మంజూరయ్యాయని వైరా ట్రాన్స్కో డీఈ బండి శ్రీనివాసరావు తెలిపారు. వైరా మునిసిపాలిటీ పరిధిలో శాంతినగర్లో, మండలంలోని రెబ్బవరంలో సబ్స్టేషన్లు ఏర్పాటుచేస్తామని పేర్కొన్నారు. ఒక్కో సబ్స్టేషన్కు రూ.మూడుకోట్ల చొప్పున నిధులు మంజూరయ్యాయి. వైరా మునిసిపాలిటీలో 12వేలకు పైగా సర్వీస్లున్నాయి. దాంతో మునిసిపాలిటీ పరిధిలోని వైరా, పల్లిపాడు, దిద్దుపూడి, శాంతినగర్లు కలిపి ఈ సబ్స్టేషన్ను ఏర్పాటుచేస్తామని తెలిపారు. రెబ్బవరంలో రెబ్బవరం, తాటిపూడి, కొష్టాల, జింకలగూడెం, కొండకొడిమ, ఖానాపురం గ్రామాలను కలిపి సబ్స్టేషన్ ఏర్పాటుచేస్తామని తెలిపారు. ఒక్కో విద్యుత్ సబ్స్టేషన్కు ఎకరం చొప్పున స్థలాన్ని ప్రభుత్వం సమకూర్చాల్సి ఉంది. స్థలాలు లభించిన వెంటనే సబ్స్టేషన్ల నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు.

వైరాలో ఈదురుగాలులతో భారీ వర్షం



వైరాలో నేలకూలిన తాటిచెట్టు

వైరా, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): వైరాలో ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులతో కుండపోతగా వర్షం కురిసింది. ఆదివారం పగలంతా తీవ్ర ఉక్కపోత, ఎండతో ప్రజలు అల్లాడిపోయారు. హఠాత్తుగా రాత్రి ఏడుగంటల సమయంలో ఆకాశం మేఘావృతమై భారీ శబ్దాలతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. భారీ ఈదురుగాలులతో కోతకు వచ్చిన వరిపంట పలుచోట్ల నేలవాలింది. మామిడితోటలు మొత్తం దెబ్బతిన్నాయి. పలు గ్రామాల్లో కోసి ఆరబోసిన ధాన్యం, మొక్కలు తడిసిపోయాయి.

వడగళ్ల వాన, ఈదురు గాలి బీభత్సం

కల్లూరు: వడగళ్ల వాన, ఈదురు గాలులు ఆదివారం రాత్రి కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో బీభత్సం సృష్టించాయి. మండల పరిధిలోని పుల్లయ్యబంజరు ఐకేపితో పాటుగా పలు గామాల్లో ధాన్యం కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయినాయి. కల్లూరు పట్టణంలోని పుల్లయ్యబంజర వీధి వైపున గల ఓ నివాసా గృహం (రేకుల ఇల్లు) కూప్పకూలింది. దీంతో అప్రమత్తమైన కుంటుంబ సభ్యులు తేరుకోని సురక్షితంగా ప్రాణాలతో బయట పడ్డారు. లింగాల టు చెన్నూరు గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై, ముచ్చవరం గ్రామంలో విద్యుత్ స్తంభాలు విరిగి పడటంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. పలు గ్రామాల్ల విద్యుత్ లైన్లపై చెట్లు విరిగిపడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచి పోవటంతో పలు గ్రామాలు ఆదివారం రాత్రి అంధకారంగా మారాయి. యాసంగి సాగులో దిగుబడి అయిన ధాన్యం అమ్ముకుందామని కేంద్రాల్లో ఆరబెట్టిన వేలా క్వింటాళ్ల ధాన్యం వాననీటికి తడవటంతో వరి సాగు రైతులు కంట తడిపెడుతున్నారు.



కల్లూరులో కుప్పకూలిన ఇల్లు

బీజేపీతోనే దేశానికి మేలు

పార్టీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్రెడ్డి

పేరువంచలో బీజేపీ గావ్ చలో.. బస్తీ చలో కార్యక్రమం



మాట్లాడుతున్న సుధాకర్రెడ్డి

కల్లూరు, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో బీజేపీ పాలనతోనే దేశానికి అన్ని విధాలుగా మేలు జరుగుతుందని బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో బీజేపీ తలపెట్టిన గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా ఏర్పాటైన సభలో సుధార్రెడ్డి ప్రసంగించారు. మోదీ ప్రభుత్వ పాలనలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కేంద్రం చేపడుతున్న పథకాలకు రాష్ట్రం తన వాటా ఇవ్వకుండా అడ్డు పడటంతో అనేక పథకాలు రద్దైనాయని చెప్పారు. దేశంలో రైతుల కోసం యువతకు, మహిళలకు, నిరుపేదలకు అనేక సబ్సిడీ పథకాలు అందిస్తు వారి అభ్యున్నతికి బీజేపీ ప్రభుత్వం పాటుపడుతుందని వివరించారు. పది సంవత్సరాల మోదీ పాలనలో దేశంలో సుపరిపాలన సాగుతుందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్లు ఎన్నికల సమయంలో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసగించాయని విమర్శించారు. దేశానికి బీజేపీ సేవా దృక్పథంతో పాలన సాగిస్తుండగా, కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు కుటుంబ సభ్యులతో రాజకీయం చేస్తున్నాయని సుధాకర్రెడ్డి ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న 9 రకాల కార్యక్రమాల అమలు తీరును పరిశీలించేందుకు ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు వివరించారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న సుధాకర్రెడ్డి

మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో బీజేపీ తలపెట్టిన గ్రామ సందర్శన కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ నాయకుడు సుధాకర్రెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానికంగా గల చౌక దుకాణంలో సన్నరకం బియ్యంను కాంటా వేసి లబ్దిదారునికి అందజేశారు. వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, బీజేపీ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, నాయకులు ఈవీ రమేష్, నున్నా రవి, వీరంరాజు, గుమ్మా రామకృష్ణ, అనిల్, పుల్లారావు పాల్గొన్నారు.

బోనకల్లో..

బోనకల్: మండలంలోని రావినూతల గ్రామంలో ఆదివారం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్రెడ్డి ఆదేశాల మేరకు మండల నాయకులు గ్రామ చలో, బస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రధాని మోదీ చిత్తశుద్ధితో పని చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేసి అక్కడ శ్రమదానం చేశారు. అంబేద్కర్ ఆశయ సాధన మేరకు బీజేపీ పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక, రాష్ట్ర, జిల్లా నాయకులు తాళ్లూరి సురేష్, జంపాల రవి కుమార్, బోళ్ల బిక్షపతి, వీరపనేని అప్పారావు, మామిళ్ల కోటేశ్వరరావు, మల్లాచారి, సంగీత, రాధాకృష్ణ, పరుశురాం, శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.



బోనకల్లో నిర్వహించిన కార్యక్రమం

టాలెంట్ టెస్ట్ నిర్వహించవద్దంటూ యాజమాన్యాల నిరసన



నిరసన తెలియజేస్తున్న యాజమాన్యాలు

సత్తుపల్లి, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఓ పాఠశాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహించవద్దంటూ ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు ఆందోళన చేసిన సంఘటన ఆదివారం సత్తుపల్లిలో చోటుచేసుకుంది. స్థానిక కాకర్లపల్లి రోడ్డులోని నారాయణ స్కూల్లో 6నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం నీట్ పరీక్షను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించగా 200మందికి పైగా హాజరయ్యారు. ఈ క్రమంలో తమ పాఠశాల విద్యార్థులతో పాటు అమాయకులైన తల్లిదండ్రులను మోసం చేస్తూ ఈ పరీక్షను నిర్వహిస్తున్నారంటూ పాఠశాలలోని ప్రిన్సిపాల్ గది ఎదుట ఆందోళన చేశారు. అమాయకులైన విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసి.. ఈ టెస్ట్ నిర్వహిస్తున్నాయని యాజమాన్యాలు ఆరోపించాయి. టాలెంట్ టెస్ట్ను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఎంఈవో నక్కా రాజేశ్వరరావు పాఠశాలకు చేరుకుని టాలెంట్ టెస్ట్ను నిలిపివేయించారు. పరీక్ష, జవాబు పత్రాలను స్వాధీనం చేసుకుని ఉన్నతాధికారులకు నివేదిస్తానని చెప్పడంతో ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు ఆందోళనను విరమించాయి.

కాగా తల్లిదండ్రుల అనుమతి, వారి ఇష్టంతోనే ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని, హైదరాబాద్ స్థాయిలో విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించేందుకే తమ సంస్థ ఆధ్వర్యంలో ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ యనమల రామ్మూర్తి తెలిపారు. ఇందులో ఎటువంటి మోసమూ లేదని ఆయన పేర్కొన్నారు.